మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
సోమవారం | 27 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 8



## గ్రామాలలో అభివృద్ధిపై చర్చ జరగాలి

విద్యార్థి భవిష్యత్తును మార్చే బడులు,
వైద్యం అభివృద్ధి జరగాలి..
తాత్కాలిక అభివృద్ధి కాదు శాశ్వత
పరిష్కారమే జీవిత లక్ష్యం..
సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి..
ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



వివరాలు4లో..

# తుమ్మల సమీక్షతో అలజడి..

– బిఆర్ఎస్‌లో
కొత్త తగాదా
– 'సీతారామా'పై
తుమ్మల సమీక్ష వెనుక
ఉన్నదెవరు..?
– మంత్రి ఉండగానే
మాజీ మంత్రి
జోక్యమేమిటో..?



**ఖమ్మం, ఫిబ్రవరి 26(మనం బ్యూరో) :** సీతారామ ప్రాజెక్టు పనులపై నీటి పారుదల అధికారులతో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేపట్టిన సమీక్ష బిఆర్ఎస్‌లో కొత్త అలజడిని సృష్టించింది. ఏ హోదాలో తుమ్మల సమీక్ష జరపారనే అంశం చర్చనీయాంశమైంది. మంత్రి పువ్వాడ ఉండగా మాజీ మంత్రి సమీక్ష జరపడమేంటని బిఆర్ఎస్‌లో కొంతమంది అంతర్గత చర్చ.

మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం దమ్మపేట మండలంలోని గండుగులపల్లి లోని తన నివాస గృహంలో సీతారామ ప్రాజక్టు పై ఇంజనీరింగ్ అధికారులను పిలిపించి సమీక్ష నిర్వహించారు. ఆయన సమీక్ష సీఎం ఆదేశాల మేరకు జరిగిందా ? లేక ఆయన సొంతంగా చేశారా ? అనే సందేహాలు ఉన్నాయి. సాధారణంగా జిల్లా మంత్రి దీనిపై అధికారులతో సమీక్ష జరుపుతారు . జిల్లాకు చెందిన మంత్రి అజయ్ కుమార్ గతంలో అనేక సార్లు సమీక్ష జరిపారు. మంత్రి జిల్లాలో ఉండగానే మాజీ మంత్రి పిలిస్తే అధికారులు వెళ్లడం, ప్రాజక్టు గురించి వివరించడం, అంతేగాకుండా ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్లతో తుమ్మల ఫోన్ లో మాట్లాడటం చర్చనీయాంశమైంది. దీనిపై బిఆర్ఎస్‌లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. తుమ్మల సమీక్ష వెనుక ఓ అదృశ్య శక్తి ఉందనే వాదన వినిపిస్తోంది. జిల్లాలోనే కాదు రాష్ట్రంలోని 2లో...



# పొలాలకు రాజబాటలు

**మంత్రి పువ్వాడ అద్వితీయ కృషి**
**రూ.2 కోట్ల నిధులతో శరవేగంగా డొంక రోడ్ల నిర్మాణ పనులు**
**హర్షిస్తున్న రఘునాథపాలెం మండలం రైతన్నలు**



**రఘునాథపాలెం, ఫిబ్రవరి 26(మనం న్యూస్) :** ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధిని మంత్రి అజయ్ పరుగులు పెట్టిస్తున్నారనడంలో ఎలాంటి సందేహాలు లేవు. రఘునాథపాలెం మండలంలో రైతులు పొలాలు వెళ్లడానికి ఇబ్బందులు లేకుండా రోడ్ల రూపురేఖలు మార్చేశారు. మండల వ్యాప్తంగా ప్రధాన రోడ్లు అన్ని ఇప్పటికే సుందరంగా తయారయ్యాయి. 10 సంవత్సరాల క్రితం ఖమ్మం నియోజకవర్గంను చూసి ఇప్పుడు చూసినవాళ్లు అబ్బురపడుతున్నారు. గతంలో కొంత అభివృద్ధి జరిగినా ఇప్పుడు వందల కోట్లతో పనులు జరుగుతున్నాయి. దానిలో భాగంగానే రఘునాథపాలెం మండలంలో రైతులు పొలాలకు వెళ్లడానికి ఇబ్బందులు లేకుండా రెండు కోట్ల ప్రత్యేక నిధులతో డొంక రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో పూర్తి కావచ్చాయి. ఈ సందర్భంగా మండల ప్రజానీకం, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# కాలినడకనే...



– పలు అభివృద్ధి కార్యక్రమాల్లో
పాల్గొన్న నామ, సండ్ర
– బ్రహ్మరథం పట్టి, పూల వర్షం
కురిపించిన మహిళలు



**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 26 (మనం న్యూస్):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి ఆదివారం సత్తుపల్లి పట్టణంలోని వివిధ వార్డుల్లో కాలి నడకన చేసిన సుడిగాలి పర్యటనకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలకు,కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అన్ని వార్డుల్లోనూ కాలి నడకన వెళ్లి ,ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ప్రజలు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున బ్రాహ్మరథా పట్టి, ఎంపీ నామ, ఎమ్మెల్యే సండ్ర పై పూల వర్షం కురిపించి, ఆదరించారు. 3,4,5,6,15,16,17, 18 తదితర వార్డుల్లో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది.పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని, 2లో...



## పలు శుభకార్య క్రమాల్లో పాల్గొన్న పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :**నియోజకవర్గ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఆదివారం మండలంలోని పలు శుభ కార్యక్రమాలో పాల్గొన్నారు. ఉదయం 11 గంటలకు కొక్కిరేణి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ తిరుమల కోల్ స్టోరేజ్ ను ప్రారంభించారు అనంతరం ఆయన సుబ్లేడు గ్రామం వెళ్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ధ్వజస్తంభం పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. పిండిప్రో లు గ్రామంలో ఖమ్మం నగర కార్పొరేటర్ దొడ్డ నగేష్ ఉప్పలమ్మ తల్లి కార్యక్రమానికి హాజరయ్యారు అనంతరం ఖమ్మం నగరంలోని శ్రీరక్ష హాస్పిటల్ లో పిండిప్రోలు గ్రామానికి చెందిన న్యాయవాది రాయల పావెల్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న మండల రైతు బంధు కన్వీనర్ చావా శివరామకృష్ణ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్ సిరి గద్దె ఉపేందర్ టిఆర్ఎస్ రూరల్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణు రూరల్ మండలం ఎంపీపీ బెల్లం ఉమా జడ్పిటిసి వరప్రసాద్ సర్పంచులు దేవారం దేవేందర్ రెడ్డి బోడ మంచా నాయక్ రామచంద్రు తదితరులు పాల్గొన్నారు

## కారును తగలబెట్టిన గుర్తు తెలవని వ్యక్తులు



**ఇల్లందు, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :** ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామ పంచాయతీ లో శనివారం అర్థ రాత్రి 12వ వార్డు కౌన్సిలర్ కోటి కారు ఇంటిముందు పార్క్ చేసుకొని నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలవని వ్యక్తులు ఆ వాడలో ఉన్న స్ట్రీట్ లైట్లు పగలగొట్టి చీకట్లో కారుపై పెట్రోల్ పోసి క తగలబెట్టారని వార్డు కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేశాడు. అర్ధరాత్రి పూట వార్డ్ కౌన్సిలర్ కోటి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని కారు తగలబడ్డ తీరును, సంఘటనా స్థల పరిస్థితులను, పరిశీలించారు. కోటి ఇచ్చిన ఫిర్యాదులు పరిగణంలో తీసుకొని దర్యాప్తు చేపట్టారు. త్వరలో నిందితులను అదుపులోకి తీసుకుంటామని. పూర్తిస్థాయి విచారణ అనంతరం నిందితులపై చర్యలు చేపడతామని స్థానిక పోలీసులు వివరించారు...

## సమాజ అసమానతలపై ఆగ్రహ జ్వాల...నీలిమ ఆగ్రహి



**ఖమ్మం కల్చరల్, మనం న్యూస్ :** నేను పెదవి విప్పకున్నా నాలోని చీకటిని విని వెలుగు దారి వేసిన అమ్మకు అంకితం అంటూ ప్రారంభించిన నీలిమ తనలోని చీకటికి కారణాలను వెతుకుతూ తాను అనుభవించిన జీవితపు గమనంలో నుండి ఉవ్వెత్తున ఎగిసి పడిన అక్షర జ్వాలే...నీలిమ ఆగ్రహి అని వక్తలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. యన్.యస్.పి కాలనీలోని టెండర్ రూట్స్ పాఠశాలలో జరిగిన ఆగ్రహి పుస్తకావిష్కరణ సభలో కేంద్ర సాహిత్య అకాడమీ కేంద్ర కమిటీ సభ్యుడు ప్రసేన్ అధ్యక్షతన జరిగిన సభలో నంది అవార్డు గ్రహీత,ప్రముఖ నాటక రచయిత తాటికొండాల నరసింహారావు ఆగ్రహి పుస్తకావిష్కరణ చేశారు.. నీలిమ తన మనస్సులోని భావాలను అత్యంత వేదనాత్మకంగా కోపంతో ఆక్రోశంతో ,ఉద్వేగంతో వెలిబుచ్చారని కాదు అన్న చోట ఔను అని నిరూపించటానికి చేసిన ప్రయత్నం ఖచ్చితంగా అభినందనీయమని ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు అన్నారు.. అన్ని రంగాలలోని ఆధిపత్య వ్యతిరేక పోరాట సంఘర్షణే నీలిమ ఆగ్రహి అని అర్థం చేసుకోవాలని విద్యావేత్త రవిమారుత్ అన్నారు..ఆగ్రహి పుస్తకాన్ని పుప్పాల శ్రీరామ్,కన్నోజు ఫణి మాధవి విశ్లేషిస్తూ అనేక భావోద్వేగాల నియంత్రణ నుండి బయటపడి తాను ఎదుర్కొన్న ప్రతి సందర్భాన్ని ప్రతిఘటించటానికి,సమాజంలోని మూఢతను నిర్మూలించే ఒక ప్రాతిపదికను తన ఆగ్రహి కవితా సంపుటి ద్వారా ఏర్పరిచారని అభిప్రాయపడ్డారు..కేంద్ర సాహిత్య అకాడమీ యువ రచయిత అవార్డు గ్రహీత తగుళ్ళ గోపాల్ మాట్లాడుతూ మంచిని మరచి విలయతాండవం చేస్తున్న సమాజంపై బడబాగ్ని కురిపించిన నీలిమ కవిత్వం సంచలనం సృష్టిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కవులు రచయితలు సాహితీవేత్తలు అనిల్ డ్యాని,వంశీకృష్ణ,అట్లూరి వెంకటరమణ, వురిమళ్ళ సునంద,జయశ్రీ మువ్వా, రూపా రుక్మిణి,వి.యస్.రావు తదితరులు పాల్గొన్నారు..సభకు తోట సుభాషిణి స్వాగతం పలుకగా,తాళ్ళూరి రాధ వందన సమర్పణ చేశారు..

## మనీష్ సిసోడియా అరెస్టు కు ఆఫ్ ఖండన

**ఖమ్మం, ఫిబ్రవరి 26(మనం న్యూస్) :** దేశంలోనే ఉత్తమమైన విద్యా మంత్రి,డిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా అరెస్టును ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం పార్లమెంటు ఇన్చార్జి నల్లమోతు తిరుమల రావు నేనొక ప్రకటనలో ఖండించారు.ఆదానీ కేసు ప్రచారం నుండి మీడియా దృష్టి మరల్చి డానికి ఆమ్ ఆద్మీ పార్టీ నేత సిసోడియా ను అరెస్టు చేశారు.ఆమ్ఆద్మీపార్టీ జాతీయ పార్టీ గా అవతరించి బ్యాలెట్ పేపర్ నందు బీజేపీ కంటే ముందు ఉండడం సహించని మోడీ , బీజేపీ ఉద్దేశపూర్వకంగా ఆఫ్ ప్రతిష్టను దెబ్బతీయడం కోసం సిబిఐ,ఉండాలనీ వాడుకుంటుంది ఆయన ఆరోపించారు.రాజ్యాంగ సంస్థలను నిస్సిగ్గుగా దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్షాలను రాజకీయంగా ఇబ్బంది పెట్టడానికి ఇంతగా వాడుకోవడం భవిష్యత్తు నఇయంత్రఋుత్వ పోకడలకు చిహ్నాలు గా ఆయన పేర్కొన్నారు.దేశప్రజలు బీజేపీ నిజరూపం అర్థం చేసుకునే రోజు ఎంతో దూరంలో లేదని అన్నారు.ఒక ఉత్తమమైన విద్యా మంత్రి, బలహీన వర్గాల ప్రతినిధి సిసోడియా అరెస్టును ప్రతిఒక్కరూ ఖండించాలని కోరారు.

## పివి మృతికి టీఎస్ యూటీఎఫ్ ఘన నివాళి

**బోనకల్, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :** మధిర సమితిగా ఉన్న కాలంలోనే ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాతగా యుటిఎఫ్ విస్తరణ కోసం విశేషంగా కృషి చేసిన పిల్లలమర్రి వెంకటేశ్వరరావు (పి.వి.) టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం, మధిర డివిజన్ నాయకులు ఘన నివాళులర్పించారు.. ముష్టికుంట గ్రామంలో మరణించిన పి.వి. భౌతికకాయాన్ని సందర్శించి పూలతో నివాళులర్పించడం జరిగింది.. టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా పూర్వ కార్యదర్శి రావిరాల లక్ష్మణరావు మామ పిల్లలమర్రి వెంకటేశ్వరరావు మధిర, బోనకల్,ఎర్రుపాలెం ప్రాంతాలలో పని చేస్తూనే యుటిఎఫ్ విస్తరణ కోసం కృషి చేశారని నేతలు పేర్కొనానరు. నివాళులర్పించిన వారిలోటీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.వి. నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు వి.రాంబాబు, రంజాన్, మధిర డివిజన్ నాయకులు వినోద్ రావు, బి.నాగరాజు , అనుమోలు కోటేశ్వరరావు, వీరయ్య, ఇబ్రహీం, సీనియర్ నాయకులు, జిల్లా పూర్వ కార్యదర్శి తాళ్ళూరి ఆంజనేయులు, మీరాఖాన్, ఆశీర్వాదం, బోజెడ్ల ప్రభాకర్ తదితరులున్నారు.

## కాలినడకనే..

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాల్లో కదం తొక్కారు. కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు డాక్టర్ కుసంపూడి నరసింహారావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నాయకులు మోరంపూడి ప్రసాద్, దొడ్డా హైమావతి, శంకర్ రావు, వాసు, మరికంటి శ్రీనివాస్, చవ్వ మధు, హరి కృష్ణారెడ్డి, చలగల కృష్ణయ్య, అమరవరపు కృష్ణారావు, షేక్ రఫీ, సూరిబాబు, మేకల భవానీ,వనమా వాసు, వేములపల్లి పుష్పలత, మధు, షేక్ కరీముల్లా,మట్టా ప్రసాద్,అబ్దుల్లా, నాగులమీరా, అప్పారావు,ప్రసాద్, రాణి, తదితరులతో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు తదితరులతో పాటు పార్టీ మధిర నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి తాళ్లూరి హరీష్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

**నామ, సండ్ర ఆశీర్వాదాలు :**

కిరాణా జాగిరి మర్చంట్ కల్యాణ మండపంలో నూతన జంట రహీం పాషా – సానియా ను ఆశీర్వదించారు. అనంతరం లంకపల్లికి చెందిన మువ్వా శ్రీనివాసరావు తమ్ముడు గోపాలరావు కుమారుడు నితిన్ – రేష్మ ను దీవించారు. అనంతరం కుమ్మరి బిక్షం మవరాలి ఓణీల ఫంక్షన్ కు హాజరై, వారిని ఆశీర్వదించారు. అలాగే వెనిగళ్ల మహేష్ బాబు కుమారుడు ముఖేష్ సాయి, పరిపూర్ణ తో పాటు కృష్ణ – వాసవీ జంటలను కూడా ఆశీర్వదించారు.తర్వాత దూదిపాళ్ల రాంబాబు మనవడి పుట్టిన రోజు వేడుకలకు హాజరై ఆశీర్వదించారు. ఇదే సందర్భంలో ఎన్ టి ఆర్ కాలనీలోని కల్యాణ మండపంలో గంగారపు శ్రీనివాసరావు కుమారుడు వినయ్ – కౌశిక్ లను దీవించారు. లచ్చన్నగూడెం సొసైటీ ఛైర్మన్ సోమిరెడ్డి కుమారుడు ప్రేమ్ చంద్ – చైతన్య దీప్తి లను కూడా దీవించారు.

**నామ, సండ్ర పరామర్శలు :**

అంబేద్కర్ నగర్ లో అనారోగ్యంతో బాధపడుతున్న పర్సా ఆదయ్య ను పరామర్శించారు.3వ వార్డు లో అనారాగ్యంతో ఉన్న మిరియాల సరోజినీని పరామర్శించి, ధైర్యం చెప్పారు.

## తుమ్మల సమీక్షతో అలజడి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టులన్నింటిపై తుమ్మలకు అవగాహన ఉంది. ఆపార అనుభవముంది. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన చాలాకాలం భారీనీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు . జిల్లాలో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా రూపుదిద్దిన సీతారామ ప్రాజెక్టుకు తుమ్మల రూపకల్పన చేశారు. పాలేరులో ఓడిపోయాక పదవులకు దూరమయ్యారు. అయినా అప్పుడప్పుడు జిల్లాలోని పెండింగ్ పనులపై ఉన్నతాధికారులతో మాట్లాడుతుండడం తుమ్మల చేస్తుంటారు. గతంలో హైవే రోడ్లకు సంబంధించి కేంద్రంలోని ఉన్నతాధికారులతో భేటి అయిన దాఖలాలు ఉన్నాయి. ఇప్పుడు ఏకంగా అధికారులను తన ఇంటికే పిలిపించుకుని మాట్లాడడం వెనుక కారణాలేంటనేది పలువురిని వేధిస్తున్న ప్రశ్న. తను ఇష్టంగా రూపుదిద్దించిన ప్రాజెక్టు పనులు పూర్తి కాకపోవడంపై అసంతృప్తిగా ఉన్నందునే ఇరిగేషన్ అధికారులతో సమీక్ష జరిపి ఉంటారనేది కొంతమంది వాదన. రాష్ట్ర పెద్దల సూచన మేరకు సమీక్ష జరపారని మరికొంతమంది అంటున్నారు. కారణాలేమైనా తుమ్మల వ్యవహారం బిఆర్ఎస్‌లో కొత్త తగాదాను తెచ్చిపెట్టినట్లయింది.

## చెస్ పోటీల విజేతకు జి.యం అభినందనలు

**ఇల్లందు ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :** ఇల్లందు సీఎం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో 2022– 23 క్రీడా సంవత్సరానికి గాను పశ్చిమ బెంగాల్ లోని సాంక్టోరియా లో నిర్వహించిన కోల్ ఇండియా స్థాయి చెస్ పోటీలలో ఫస్ట్ రన్నరప్ గా విజయం సాధించిన చెస్ క్రీడాకారుడు, మెడికల్ సూపరింటెండెంట్ డా. జగన్మోహన్ రావుకి ఇల్లందు ఏరియా జి.యం.ఎం.షాలెం రాజు అభినందనలు తెలియజేశారు. ఆదివారం జి.ఎం కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో జి.యం. ఎం.షాలెం రాజు చేతులమీదుగా ఫస్ట్ రన్నరప్ బహుమతి, సంబంధిత ప్రశంసా పత్రం డాక్టర్ జగన్ మోహన్ రావు అందుకున్నారు. ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో వారు మరిన్ని బహుమతులు గెలుచుకోవాలని ఆకాంక్షించారు. సమయస్ఫూర్తితో ఆడితనే చెస్ పోటీలో విజయం సాధించడం సాధ్యమవుతుందని ఎటువంటి డిప్రెషన్లో గురి కాకుండా మానసిక ప్రశాంతతతో ఎత్తుకుపోయి ఎత్తివేస్తూ గెలవడం చెస్ లోనే సాధ్యమని వారు తెలిపారు. అదేవిధంగా సింగరేణి సంస్థ క్రీడాకారులకు ఇస్తున్నటువంటి సౌకర్యాలు ప్రోత్సహాన్ని ప్రతి



క్రీడాకారుడు వినియోగించుకొని మరిన్ని బహుమతులు గెలుచుకొని సంస్థ పేరును నిలబెట్టాలని జిఎం షాలేం రాజు కోరారు.కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షులు పి.శ్రీనివాసు, ఏరియా ఇంజనీర్ జి. ప్రభాకర్ రావు, డి.జి.యం. (పర్సనల్) జి.వి.మోహన్ రావు, డి.జి.యం. (ఫైనాన్స్) రామచంద్ర, క్రీడల కార్యదర్శి జి.శ్రీహరి, క్రీడల సమన్వయకర్త డి.శ్రీనివాస రావు,ఇతర అధికారులు బాలాజీ నాయుడు, మహేశ్వర్,సాయి స్వరూప్, ఇతర ఉద్యోగులు పాల్గొనారు.

# 28న కొత్తగూడెం క్లబ్‌లో మెగా జాబ్ మేళా

**– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**




**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 26 (మనం ప్రతినిధి) :** ఉపాధి మరియు శిక్షణశాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు శనివారం కార్యాలయంలో ఈనెల 28వ తేదీన నిర్వహించిన జాబ్ మేళాకు సంబంధించి ఉపాధి కల్పన అధికారి శాఖ ద్వారా రూపొందించిన గోడపత్రిక ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు ప్రైవేటు కంపెనీలలో ఉపాధి కల్పించడానికి ఈ నెల 28వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించబడుతున్నట్లు ఆయన చెప్పారు. కొత్తగూడెం క్లబ్ లో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన చెప్పారు.

**విద్యార్హతలు:** 8వ తరగతి / 10 వ తరగతి/ఇంటర్/డిగ్రీ/ డిప్లొమా/పి.జి.సి.ఎ. ఇంజనీరింగ్/యం.బి.ఎ. / యం.సి.ఎ. / ఐ.టి.ఐ. (ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, వెల్డర్, సివిల్, కార్పెంటర్, ప్లంబింగ్ తదితర...) పైన పేర్కొన్న ఏదైనా విద్యార్హతలు కలిగి ఉండి ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా ఫారంతో పాటు విద్యార్హతల జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలని ఆయన తెలిపారు. మొత్తం 3 వేల ఖాళీలతో అతి భారీ స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవల్సిందిగా నిరుద్యోగులందరికి ఆయన సూచించారు. 2 వేల పోస్టులు జిల్లా స్థాయిలోను, వేయి పోస్టులు సాఫ్ట్ కంపెనీ లలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పన అధికారి శ్రీమతి వేల్పుల విజేత తదితరులు పాల్గొన్నారు.

# అంచలంచెలుగా వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తా..

**– నేను కౌన్సిలర్ గా ఎన్నికైన తర్వాత జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు , మున్సిపల్ చైర్ పర్సన్ లతా జయకర్ ఆధ్వర్యంలో వార్డులోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాము**
**– మున్సిపాలిటీ లో అంబారుపేట ను కలిపిన తర్వాత అంబారుపేట ను మధిర ను అనుసంధానం చేసే విధంగా ట్యాంక్ బండ్ నిర్మాణం మా వార్డ్ ప్రజలకు మెరుగైన సౌకర్యం**
**– నాకు సహకరిస్తున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుకి, చైర్ పర్సన్ మొండి తోక లతా జయకర్ కి, నా వార్డు ప్రజలందరికీ కృతజ్ఞతలు**
**– మున్సిపల్ 3వ వార్డ్ కౌన్సిలర్ కర్నాటి భారతి**



**మధిర, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డు అంబారుపేట నందు అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగినాయని ప్రస్తుతం అభివృద్ధిలోని భాగంగా కల్వట్ల నిర్మాణం, సిమెంట్ రోడ్డు నిర్మాణం, ఇంటింటికి త్రాగునీరు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు వార్డు కౌన్సిలర్ కర్నాటి భారతి తెలియజేశారు. భవిష్యత్తులో కూడా వార్డ్ లో ఉన్న పలు సమస్యలపై జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ,మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్ సహాయ సహకారాలతో మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ప్రజలందరూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన నమ్మకానికి మరియు వారు ఎల్లవేళలా సహకరిస్తున్నందుకు వార్డ్ ప్రజలందరికీ కృతజ్ఞతలను వార్డ్ కౌన్సిలర్ కర్నాటి భారతీ తెలియజేశారు.

# జిఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత మధ్యాహ్న భోజన వసతి, వైఫై ఏర్పాటు




**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 26 (మనం ప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉద్యోగ సాధన కోసం జరుగనున్న వివిధ పోటీ పరీక్షలకు సమయాత్తం అవుచున్న దాదాపు 200 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఈరోజు నుండి 3 నుండి 4 నెలల వరకు ఉచిత మధ్యాహ్న భోజన పథకం మరియు ఉచిత వైఫై సౌకర్యం డాక్టర్ జి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాస రావు సౌజన్యంతో ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గడల శ్రీనివాస రావు , డిపిఆర్‌కు శీలం శ్రీనివాస్, గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ మోరే భాస్కర్, పాల్వంచ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్ , సంస్థ జిల్లా కార్యదర్శి కనకవల్లి, గ్రందపాలకులు వరలక్ష్మి , నవీన్ , మధుబాబు మరియు మునీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో జన్మించి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసే అవకాశం కలగడం తన అదృష్టమని , తాను చేస్తున్న ప్రజోపయోగ కార్యక్రమాల ద్వారా లబ్ది పొంది సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడితే అది తనకు సంతృప్తి కలిగిస్తుందని . నిరుద్యోగ యువతీయువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగ సాధనలో ముందు వరసలో ఉండాలని మన జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు . ఇంకా నిరుద్యోగుల ఉద్యోగ సాధనకు అవసరమైతే ఎటువంటి సౌకర్యాలు కావలసిన ఏర్పాటు చేస్తానని భరోసా ఇచ్చారు . ఈ సందర్భంగా ఇతర వక్తలు మాట్లాడుతూ, లక్షలాది రూపాయలు వెచ్చించి ఇంత మంచి అవకాశం కల్పించిన జి ఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గడల శ్రీనివాస రావు ఔదార్యాన్ని ప్రశంసించి ఆయనకు శాలువ కప్పి పూల మొక్కను బహుకరించారు. యువతీ యువకులు కృతజ్ఞతలు తెలియచేసారు.

# ఎస్.బి. ఐ.టి. కళాశాలలో ముగిసిన 5రోజుల మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూం శిక్షణా కార్యక్రమం



**ఖమ్మం, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :** ఖమ్మం నగరం లోని ఎస్. బి. ఐ .టి ఇంజనీరింగ్ కళాశాల లో గత ఐదు రోజులుగా టాస్క్ సౌజన్యం తో ఎం.బి. ఎ.విద్యార్థులకు జరుగుతున్న 5రోజుల శిక్షణా కార్యక్రమం ముగిసింది.ఈ సందర్భం గా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ఎంబిఎ విద్యార్థులకు ప్రస్తుతం కంపెనీలు చాలా అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు.వారి ఇంటర్వ్యూ అవసరాలు మెరుగుపరిచేందుకు వారికి సరైన మార్గ నిర్దేశనం చేసేందుకు టాస్క్ ఆధ్వర్యంలో మరిన్ని శిక్షణలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు తమకు ఉన్న విషయ పరిజ్ఞానాన్ని ఇంటర్వ్యూ లలో ప్రదర్శించి విజయం సాధించడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం అని పేర్కొన్నారు.దీనిలో విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ , కమ్యూనికేషన్స్ స్కిల్స్, రెజ్యూం ప్రిపరేషన్, ఇంటర్వ్యూ స్కిల్స్ లీడర్ షిప్ క్వా లిటీస్ లను నేర్పించడం జరిగిందన్నారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రీ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎంబిఎ విద్యార్థులు ఇంటర్వ్యూ లలో విజయం సాధించాలని యాజమాన్యం కల్పించే ఇటువంటి శిక్షణ లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కార్పొరేట్ కంపెనీలలో ఉన్నత స్థానం కోసం ఇలాంటి శిక్షణలు అవసరం అన్నారు.అనంతరం టాస్క్ శిక్షకుడు థామస్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాస రావు, ఎకడమిక్ డైరెక్టర్లు ఎ వివి శివ ప్రసాద్,జి. ప్రవీణ్ కుమార్,డా. జి.సుభాష్ చందర్, జె. రవీందర్ బాబు, అధ్యాపకులు డా. రామకృష్ణ,ఎన్. సతీష్ కుమార్,టి.పి. ఒ.లు ఎ. మల్లిఖార్జున్,ఎన్. సవిత తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తవ్వకాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :** అక్రమ మట్టి తవ్వకాలపై టాస్క్ పోర్స్ పోలీసులు దాడి చేసిన ఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. టాస్క్ పోర్స్ సిసిఎఫ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామ శివారులో మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు సమాచారం మేరకు టాస్క్ పోర్స్ పోలీసులు దాడులు చేయగా, మట్టి తవ్వకం చేపడుతున్న రెండు జేసీబీలు, 9 ట్రాక్టర్లను సీజ్ చేసి, స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా టాస్క్ పోర్స్ ఎస్సై మాట్లాడుతూ, గ్రామాల్లో అక్రమ తవ్వకాలు జరిపితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. దాడుల్లో పట్టుబడ్డ వాహనాలపై కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపాడు. ఈ దాడుల్లో టాస్క్ పోర్స్ సిబ్బంది. స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# రేపే స్వచ్ఛంద పదవీరమణ... ఈలోపులోనే గుండెపోటుతో ఎంపీడీఓ మృతి



**మధిర, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :** మోతె మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న వేమిరెడ్డి శంకర్ రెడ్డి తన స్వగ్రామమైన మధిర మండలం ,సిరిపురం గ్రామం నందు గుండెపోటు తో మరణించారు. వీరు ది 28.02. 2023 నాడు స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. వీరి అకాలమరణం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అనీ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని మండల పరిషత్ అభివృధి అధికారి,మధిర కుడుముల విజయభాస్కర్ రెడ్డి తెలియజేసారు. రేపే స్వచ్ఛందంగా పదవీ విరమణ చేయబోతున్న వేమిరెడ్డి శంకర్ రెడ్డి గుండెపోటుతో అకాల మృతి చెందడం గ్రామంలో, వారి కుటుంబంలో విషాదశాలలుకున్నాయి. వారి మృతికి పలువురు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# అమ్మ నాన్న వృద్ధాశ్రమం నందు వైద్య పరీక్షలు

**– నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు తారప్రసాద్ సేవలు అభినందనీయం**
**– ప్రతీ నెల వృద్ధాశ్రమం నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తాను – డా. శశిధర్**

**మణుగూరు, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఉడతనేని నగర్ అమ్మ నాన్న వృద్ధాశ్రమం నందు ఆశ్రయం పొందుతూ ఉన్న అనాధ వృద్ధులకు సాయి మమత హాస్పిటల్ డా.శశిధర్ పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో నెలకొల్పిన అమ్మ నాన్న వృద్ధాశ్రమం నందు ఆశ్రయం పొందుతూ ఉన్న అనాధ వృద్దులకు ప్రతీ నెల వైద్య శిబిరం ఏర్పాటు చేసి వృద్దులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తాననీ, అలాగే ఆశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ చదువుతూ ఉన్న పేద విద్యార్థినీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన సౌకర్యం నకు నా సహాకారం అందిస్తానని, ప్రతీ ఒక్కరూ తార ప్రసాద్ వలె సామాజిక బాధ్యత స్పృహ కలిగి మన చుట్టూ ఉన్న అభాగ్యుల కష్టం లో పాలు పంచుకోవాలని , ప్రతీ ఒక్కరు తమ తల్లి తండ్రులను బ్రతికి ఉన్నప్పుడే ప్రేమగా చూసుకోవాలని, మనలను వదిలి వెళ్ళాకా. మనం ఎన్ని చేసినా లాభం ఉండదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో, నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ సభ్యులు , ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తార ప్రసాద్ ఆద్వర్యంలో అశ్వాపూరం కాలేజీలో నడుస్తున్న పేద విద్యార్థినీ విద్యార్థుల ఉచిత భోజన సౌకర్యం నకు నా వంతు సహాకారం అందిస్తాను అని డా. శశిధర్ తెలియజేశారు.



# గ్రామాలలో అభివృద్ధిపై చర్చ జరగాలి...

**– విద్యార్థి భవిష్యత్తును మార్చే బదులు, వైద్యం అభివృద్ధి జరగాలి..**
**– తాత్కాలిక అభివృద్ధి కాదు శాశ్వత పరిష్కారమే నా జీవిత లక్ష్యం..**
**– సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి..**
**– త్వరలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పులుసు బొంత ప్రాజెక్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన..**
**– ప్రభుత్వ విప్ రేగా..**



**కరకగూడెం, ఫిబ్రవరి 26 (మనం న్యూస్):**
కరకగూడెం మండలం లోని సమత్ భట్టుపల్లి గ్రామం నందు బూర్గారం శ్రీ సువర్ణగిరి జ్వాలా లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ప్రాంగణం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మండల పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులతో, ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సుమారు 220 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న పులుసు బొంత ప్రాజెక్టు నిర్మాణ పనులకు గౌరవ సీఎం కేసీఆర్ ని తీసుకువచ్చి పనులకు శంకుస్థాపన చేయనున్నామన్నారు, కరకగూడెం మండలానికి కోట్లాది రూపాయల నిధులను తీసుకోవచ్చు అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు, మరి గతంలో ఎన్నడలేని విధంగా అన్ని గ్రామాలకు రహదారులను నిర్మించుకోవడం జరిగింది అన్నారు, ఇప్పటికే కోట్లాది రూపాయలు నిధులతో జీవోలు మంజూరు అవుతున్నాయని ఆయన గుర్తు చేశారు, మండల పరిధిలోని గ్రామాలలో కోట్లాది రూపాయలు నిధులతో బ్రిడ్జిలను నిర్మించడం జరుగుతుంది అన్నారు, రైతులకు సాగునీరు అందించే విధంగా అనేక ప్రాజెక్టులు నిర్మించుకోవడం జరుగుతుంది అన్నారు, విద్య వైద్య వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తున్న మన్నారు. ఇప్పటికే రైతులకు సాగునీరు అందించే విధంగానే చెక్ డాంలను నిర్మించుకోవడం జరిగింది అన్నారు, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతంతో పాటు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు, ప్రతి బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు, కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు, అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాల అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శంగా సీఎం కేసీఆర్ నిలిచారు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, రైతుబంధు రైతు బీమా ఆసరా పెన్షన్లు రైతులకు పెట్టుబడి సాయం సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలిచారు అన్నారు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మించి సాగునీరు అందజేసి వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ పంట పెట్టుబడి సాయాన్ని అందజేసి రైతులకు అండగా నిలిచిన మహనీయుడు సీఎం కేసీఆర్ ని వారన్నారు, ప్రజలకు కావలసిన సదుపాయాలు ప్రత్యేక దృష్టిసారించి సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతుంది అన్నారు, రాబోయే రోజులలో ఇంకా మరెన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, బూర్గంపాడు మార్కెటింగ్ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు, సీనియర్ నాయకులు, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు పాయం నరసింహారావు, అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు యూత్ కమిటీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ఇంటికి తెలుగుదేశం పార్టీ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

**మధిర, ఫిబ్రవరి 26 (మనం న్యూస్):**
తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సమక్షంలో రాష్ట్ర పార్టీ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ హైదరాబాద్ నందు ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమానికి సంబంధించిన కిట్ల పంపిణీ కార్యక్రమం లో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం , మధిర టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, రూరల్ మండల అధ్యక్షులు మార్నీడి పుల్లారావు, చింతకాని మండల అధ్యక్షులు నున్నా తాజుద్దీన్ . కొనిజర్ల మండల అధ్యక్షుడు తాత సుధాకర్ ,సాధినేని హనుమంతరావు, ముదిగొండ మండల



అధ్యక్షులు కనపర్తి వీరబాబు పాల్గొన్నారు. తెలంగాణలో ప్రతి ఇంటిపై టిడిపి జెండా ఎగరాలని ఈ కార్యక్రమాన్ని నాయకులంతా విజయవంతం చేయాలని వారు కోరారు.

## చిన్నారి మంద జస్మితపై కుక్కల దాడి

**– కన్నీరు మున్నీరుగా రోదిస్తున్న తల్లిదండ్రులు**
**– హుటాహుటీనా హైదరాబాద్‌కు తరలింపు**



**బోనకల్, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :**
వీధుల్లో కుక్కలు కనిపిస్తే చాలు స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రోడ్డు వెంబడి నడవాలంటే జనం జంకుతున్నారు .తాజాగా బోనకల్ మండల కేంద్రంలోని శనివారం ఓ నాలుగేళ్ల చిన్నారి మంద జస్మిత తండ్రి పుల్లయ్య సాయంత్రం సమయంలో ఆడుకుంటున్న సమయంలో ఓ వీధి కుక్క అమాంతం ఆమెపై పడి కుడి కన్నును గాయపరచగా ఆమెకు తీవ్ర విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు పాపను హైదరాబాద్ ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లాల్సిందిగా రిఫర్ చేశారు.తల్లిదండ్రులు కన్నీరు మునీరుగా రోదిస్తూ తమ బిడ్డను హైదరాబాదుకు తీసుకు వెళ్ళడం జరిగింది. గ్రామంలో వీధి కుక్కల నివారించవలసిందిగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు స్థానిక సర్పంచ్ భూక్యా సైదా నాయక్ తో మాట్లాడారు. త్వరలోనే చర్యలు చేపట్టినట్లు అందుకు అందరు సహకారం కావాలని సర్పంచ్ తెలియజేశారు. ఏది ఏమైనా వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజల్లో ఆందోళన నెలకొన్న వాటిని నియంత్రణలో అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనీ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## రెండు రాష్ట్రాల స్థాయిలో జమలాపురంలో కబడ్డీ పోటీలు

**ఎర్రుపాలెం, ఫిబ్రవరి 26 (మనం న్యూస్):** ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో హోలీ పండుగ సందర్భంగా హథిరాం బాబాజీ అండ్ సంతు సేవాలాల్ భక్తి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. మార్చి 2,3,4,5 తేదీల్లో ఈ పోటీలను జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలోని తిరుమల తిరుపతి దేవస్థానం సత్రంల వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 30,116 రూ, రెండవ బహుమతిగా 20,116 రూ, మూడో బహుమతిగా 15,116 రూ నాలుగో బహుమతిగా 10,116 రూ ఐదో బహుమతిగా 5,116 రూ ఆరో బహుమతిగా 3,116 రూపాయలు అందించనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు ఫిబ్రవరి 28వ తారీకు లోపుగా తమ తమ టీములను ఈ క్రింది నెంబర్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు.భూక్యా గోపి నాయక్ 7729957972 మరియు నూనావత్ మేగీ నాయక్ 6301483293 నెంబర్లకు తమ టీముల, గ్రామాల పూర్తి వివరాలను అందజేసి టీములను నమోదు చేసుకోవాలని తెలిపారు. దూర ప్రాంతాల నుండి వచ్చే క్రీడాకారులకు భోజన ఏర్పాట్లు కమిటీ వారు చేయనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మాజీ ఎంపీ పొంగులేటిని కలిసిన మధిర మాజీ కౌన్సిలర్ తాండ్ర జ్యోతి



**మధిర, ఫిబ్రవరి 26 (మనం న్యూస్):**
పొంగులేటి శ్రీనివాసరెడ్డి తోనే మా పయనం అని మధిర 20వ వార్డు మాజీ కౌన్సిలర్ తాండ్ర జ్యోతి తిరుమలరావు అన్నారు. ఆదివారం కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో ప్రముఖ వైద్యులు జిల్లా నాయకులు డా.కోట రాంబాబు సమక్షంలో పొంగులేటి శ్రీనవాసరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. భవిషత్తు రాజకీయాల్లో శీనన్న వెంట కలిసి నడిచేందుకు సిద్ధంగా ఉన్నాం అని, మీరు ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెంటే ఉండాలని నిర్ణయించుకున్నాం అని అన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయంగా అండగా ఉంటాను అని వారికి భరోసా కల్పించారు. శీనన్న కలిసిన వారిలో ఎర్రగుంట రమేష్ ఉన్నారు.

# కూడు, గూడు, గుడ్డతో పాటుగా ఆరోగ్యం చాలా ముఖ్యం

**– తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు**
**– డా.జీఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాల్వంచ డీవీ స్కూల్ లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ కు అశేష స్పందన**
**– భారీగా పాల్గొన్న కేటీపీఎస్ ఉద్యోగులు కార్మికులు మరియు జర్నలిస్టులు**
**– వైద్య సేవలు అందించటానికి యశోద హాస్పిటల్స్ నుండి విచ్చేసిన వైద్య సిబ్బంది.**



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేటీపీఎస్ ఉద్యోగులకు, కార్మికులకు మరియు జర్నలిస్ట్ కోసం డా.జీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాలలో మెగా హెల్త్ క్యాంప్.నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డా.గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ కూడు,గూడు,గుడ్డ తో పాటుగా ఆరోగ్యం చాలా ముఖ్యం,ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆనందమైన కుటుంబాలుగా సమాజంలో మనం ముందుకు వెళ్లగలుగుతామని, దాన్ని దృష్ట లో పెట్టుకొని కేటీపీఎస్ ఉద్యోగులు,కార్మికులు మరియు జర్నలిస్ట్ మిత్రుల కొరకు ఈ హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశామని తెలియజేశారు.కేటీపీఎస్ ఉద్యోగులు ,కార్మికులతో తనకు మాటల్లో చెప్పలేని ప్రత్యేకమైన అనుబంధం ఉందని, తనపై వారు చూపుతున్న ఆధరణ మరువలేనిదని పేర్కొన్నారు.అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జర్నలిస్ట్ లు తనకు ఆత్మీయులనీ,కోరోనా సమయంలో వారి సహకారం వెలకట్టలేనిదని వ్యాఖ్యానించారు.తనను ఒక కుటుంబ సభ్యుడిగా భావించి,వేసే ప్రతీ అడుగులో అండగా ఉండి,ముందుకి నడిపిస్తున్న జర్నలిస్ట్ మిత్రులకు ఈ రకంగా సేవ చేసుకునే భాగ్యం కలిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు.నేను పుట్టి పెరిగిన నా ప్రాంత ప్రజలకు సేవ చేసుకునే ప్రతి అవకాశాన్ని అదృష్టంగా భావించి ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని,మీ కుటుంబ సభ్యుల్లో ఒకడిగా భావించి ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా వైద్య శిబిరం నిర్వహణ సహకారం అందించిన హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ యాజమాన్యానికి,హాజరైన సిబ్బందికి, కేటీపీఎస్ కార్మిక సంఘం వారికి, పాల్వంచ–కొత్తగూడెం జర్నలిస్టు సంఘాల నాయకులకు,ప్రతినిధులకూ ,ఆప్తులు మిత్రులు, శ్రేయోభిలాషులకూ, ట్రస్ట్ ప్రతినిధులకూ, వాలంటీర్ లకు, సహాయ సిబ్బందికి, ఈ కార్యక్రమాన్ని కవరేజ్ అందించిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపార .ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ లు పాలకుర్తి వెంకటేశ్వర రావు,కే.శ్రీనివాస్ బాబు,యం.ప్రభాకర్, అసిస్టెంట్.కమాండర్ జంగయ్య తో పాటు పలు ఉద్యోగ సంఘాల నాయకులు,జర్నలిస్ట్ సంఘాల నాయకులు ,ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ సంచాలకులు డా. గడల శ్రీనివాసరావు గారిని ఘనంగా సన్మానించారు.

# ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ రేగా..

**– ఆలయంలో మొక్కలు నాటిన రేగా..**



**కరకగూడెం, ఫిబ్రవరి 26 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బూర్గారం గ్రామంలో శ్రీ సువర్ణ గిరి జ్వాలా లక్ష్మీనరసింహస్వామి ఆలయం, సమ్మక్క సారలమ్మ ఆలయం, శివాలయాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం నాడు దర్శించుకుని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, తొలిత ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు, స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు, అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావుని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.రాష్ట్ర, జిల్లా, పినపాక నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బంగారు తెలంగాణకు బాటలు వేస్తూ సంక్షేమంలో అభివృద్ధిలో తెలంగాణను నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్న సీఎం కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు, దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్ని రంగాల సర్వతో ముఖాభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముందుకు పోతున్నది అని తెలిపారు, రైతులు అంత పాడి పంటలతో విలసిల్లాలని సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కరకగూడెం మండలం బీ ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముష్టికుంట్లలో ఎరుపెక్కిన పిల్లలమర్రి వెంకటేశ్వరరావు అంతిమయాత్ర

**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**





**బోనకల్, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :** పిల్లలమర్రి వెంకటేశ్వరరావు మొదటినుంచి సిపిఎం పార్టీలో నుంచి అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొని మంచి సిపిఎం పార్టీలో క్రియాశీలకంగా పాల్గొని పార్టీ అభివృద్ధికి తన వంతు కృషిచేసిన పెద్ద ఆయనని ముష్టికుంట్ల గ్రామంలో ఆప్యాయంగా పలకరించే మహోన్నతమైన సుగుణాలు కలిగిన పెద్దమనిషి తన కంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్న పిల్లలు మరి వెంకటేశ్వరరావు మరణించడం సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతిని సుదర్శన్ రావు ఉన్నారు ముష్టికుంట్ల గ్రామంలో పార్టీ ఎన్ని వడదొడుకులు వచ్చినా గాని పార్టీ కోసం గ్రామంలో పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో నిజాయితీ నిబద్ధతగా పనిచేశారని ఇలాంటి వ్యక్తి చనిపోవడం పార్టీకి తీరని లోటని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని గ్రామానికి పార్టీ కార్యకర్తలకు మంచి సంబంధాలు ఉండేవని చిన్నవారి నుంచి పెద్దవారి వరకు తెలియని వారు లేరని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం మాట్లాడుతూ ఇన్ని వడదడుకులు వచ్చినా కానీ అన్నిటిని ఎదుర్కొని కమ్యూనిస్టు ముందుకు తీసుకపోయి ప్రజా సమస్యలపై పనిచేయడం వల్ల గ్రామంలో పార్టీకి విశేష కృషి చేశారన్నారు ఆయన అనారోగ్యంతో చనిపోవడం చాలా బాధాకరమని తను శక్తి వంచన లేకుండా పార్టీ కోసం ఎంతో కృషి చేశారని శనివారం ఆయన అంతిమయాత్ర డప్పు దళాలతో వాయిద్యాలతో తన ఇంటి వద్ద నుంచి పెద్ద ఎత్తున ఎర్రజెండాలు పట్టుకొని జోహార్ పిల్లల మర్రి వెంకటేశ్వరరావు అంటూ పెద్ద ఎత్తున అంతిమయాత్ర కొనసాగించారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు పోతిని సుదర్శన్ రావు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటే 1శ్వరరావు సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాజీ జడ్పిటిసి ఎంపీపీ కొమ్ము శ్రీనివాసరావు ముష్టికుంట్ల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ కార్యదర్శి మరియు వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున అంతిమయాత్రలో పాల్గొన్నారు

# వచ్చే నెల 5న వివేకానంద హ్యూమన్ ఎక్సలెన్స్ సిటీ క్యాంపస్ ప్రారంభం



**ఖమ్మం, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :** ఖమ్మం నగరం వైరా రోడ్డు పాత ఎల్ఐసి బిల్డింగ్ లో ఉన్న పై అంతస్థు లో వివేకానంద ఇన్స్ట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిరుద్యోగ అభ్యర్థుల కోసం నైపుణ్య శిక్షణ తరగతులు ఇచ్చేందుకు వచ్చే నెల 5 నుంచి సిటీ క్యాంపస్ తిరిగి అందుబాటులోకి రానున్నట్లు రామకృష్ణ మఠం బాద్యులు షితి కంఠనంద మహారాజ్,సంస్థ డైరెక్టర్ దేవకి వాసుదేవరావు లు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఖమ్మం నగరంలోని పాత ఎల్ఐసి బిల్డింగ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో షితి కంఠనంద మహారాజ్ మాట్లాడుతూ 2010 లో ఖమ్మంలో 11 ఇంజనీరింగ్ కాలేజ్ లు ఉండేవి.ప్రతి ఏడాది 4 వేల మంది స్టూడెంట్స్ ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసేవారు.ఉద్యోగాల కోసం తర్ఫీదు పొందేందుకు ఎందరో అభ్యర్థులకు హైద్రాబాద్ లోయర్ ట్యా0క్ బండ్ వద్ద ఉన్న రామకృష్ణ మఠం నిరుద్యోగుల్లో ఆత్మవిశ్వాసం పెంచి తోడ్పాటును అందించినట్లు చెప్పారు.వ్యక్తి నిర్మాణమే,జాతి నిర్మాణమని స్వామి వివేకానంద సూక్తిని అనుసరించి నిరుద్యోగ అభ్యర్థులకు గ్రూప్1,సివిల్ సర్వీస్,సాఫ్ట్వేర్ వంటి వాటిలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.ఖమ్మం రూరల్ మండలంలో ని గురుదక్షిణ ఫౌండర్ చేకూరి కాశయ్య సహకారంతో 2017 లో మూడు ఎకరాల స్థలాన్ని నామినల్ లీజ్ తీసుకుని అక్కడ మొదట ప్రారంభించిన శిక్షణ తరగతులను అప్పటి జిల్లా కలెక్టర్ గా పనిచేసిన సిద్ధార్థ జైన్ ప్రారంభించినట్లు తెలిపారు.అట్టి శిక్షణ తరగతులకు రావడం అభ్యర్థులకు దూరం కావడంతో,సిటీ క్యాంపస్ గా వచ్చే నెల 5 న ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.యువతకు ఫ్యాషన్ డిజైనింగ్,మహిళలకు బ్యూటీషియన్,ఎంబ్రాయిడరీ మగ్గం,ఎలెక్ట్రికల్,స్పోకేన్ ఇంగ్లీష్ వంటి కోర్స్ లలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలియజేశారు.ఈ విలేకరుల సమావేశంలో సంస్థ బాద్యులు కేశవ లాల్ పటేల్,జయంతి లాల్ పటేల్,పరశురాం,ప్రసాద్,చంద్రశేఖర్,రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**బోనకల్, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :** మండలంలో రాయన్నపేట గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా 2005 సెవెంత్ క్లాస్ బ్యాచ్ యుపిఎస్ రాయన్న పేటకు చెందిన పూర్వ విద్యార్థులు చేరుకొని వారి యొక్క తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఉన్న పూర్వ విద్యార్థులంతా కలిసి ఒక చోటికి చేరి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుతెచ్చుకుంటూ వారి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఘనంగా ఆహ్వానించి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అక్కినేడు, ఉపాధ్యాయులు ఉపేందర్, శ్రీనివాస్, సుధాకర్, సాయి కృష్ణ,ఉపాధ్యాయులు నీ సన్మానించడం జరిగింది. 2005కి సంబంధించిన పూర్వ విద్యార్థులందరూ ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ప్రముఖ వైద్యులు, జిల్లా నాయకులు డా.కోట రాంబాబు



**మధిర, ఫిబ్రవరి 26 (మనం న్యూస్):** మధిర నియోజకవర్గంలో నాయకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ కోట రాంబాబు అక్రమాల్లో పాల్గొన్నారు దీనిలోని భాగంగా సిరిపురం గ్రామానికి ఏమి రెడ్డి శంకర్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారు మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. బోనకల్ మండలం చిరునోముల గ్రామంలో బీరెల్లి కృష్ణ తల్లి ఇటీవలే మరణించగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో ఎదురు ప్రతాపరెడ్డి సతీమణి అకాల మరణం పొందగా వారి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని ఓధార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.రాంబాబు గతో పాటు డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి , బోనకల్ సర్పంచ్ భూక్యా సైదానాయక్ , జానకీపురం సర్పంచ్ చిలకా వెంకటేశ్వర్లు , శీలం వెంకట్రామిరెడ్డి , శీలం శ్రీనివాసరెడ్డి , బండి వెంకటేశ్వర్లు , గూడూరు రమణారెడ్డి , యరమల శ్రీనివాసరెడ్డి , వీరయ్య , రాము , నరేష్ తదితరులు ఉన్నారు.

# పేదల రాజ్యం కొరకు పోరాడిన కృష్ణ కుటుంబం

- కామ్రేడ్ కృష్ణది పార్టీకే అంకితమైన కుటుంబం
- రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేశారు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని



**మణుగూరు, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :**
కామ్రేడ్ పిట్టల కృష్ణ కుటుంబం సమసమాజ స్థాపన,పేదల రాజ్యం కొరకు పిట్టల కృష్ణ కుటుంబం పోరాటం చేస్తుందని సిపిఎం పార్టీకి అంకితమైందని ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు.ఆదివారం సిపిఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ పిట్టల కృష్ణ కుటుంబం కోసం కాకుండా సమాజంలో ప్రజల కోసం పని చేశారన్నారు అనేక వత్తిళ్లు ఆటంకాలు, భ్రమలు ,డబ్బులు ప్రభావం చూపుతున్న రోజుల్లో ఎర్ర జెండా పట్టుకొని ముందుకు నడవడం గొప్ప త్యాగమన్నారు సమాజం మార్పు కోసం అందరికి ఉద్యోగాలు రావాలని అందరూ చదువుకోవాలని సమసమాజం కొరకు కమ్యూనిస్టు పరిపాలన కొరకు ఆలోచించి కృష్ణ కుటుంబం పనిచేస్తుందన్నారు ఆడవాళ్లు రాజకీయాలు రావాలంటే భర్త అనుమతులు కావాలి కృష్ణ పార్టీ కోసం పని చేస్తూనే భార్య నాగమణి తో పార్టీలో పనిచేశారన్నారు కష్ట జీవుల పార్టీ సిపిఎం లో కృష్ణ కుటుంబం అంతా పనిచేశారన్నారు కృష్ణ బతకడం కోసం కుటుంబం ఎంత కష్టపడినా ఫలితం లేకుండా పోయిందన్నారు కరోనా తర్వాత గుండె జబ్బులు ఎక్కువ ఉన్నాయని అన్నారు కష్టజీవుల కోసం పనిచేయడమే కృష్ణకు నిజమైన నివాళి అన్నారు

**కృష్ణ ఇల్లు పార్టీ కార్యక్రమాల కేంద్రం : అన్నవరపు కనకయ్య**

కామ్రేడ్ పిట్టల కృష్ణ నాగమణి ఇల్లు కేంద్రంగా వ్యవసాయ కార్మిక పోరాటాలు పార్టీ కార్యక్రమాలు జరిగినాయి అని అన్నారు కృష్ణ ప్రోత్బలంతో నాగమణి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యురాలుగా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు కృష్ణ లేని లోటు అశోక్ నగర్ సమితి సింగారం పంచాయతీలో తీరని లోటు అన్నారు

**రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేశారు : నెల్లూరి నాగేశ్వరరావు**

కామ్రేడ్ కృష్ణ తల్లిదండ్రులు మల్లయ్య మల్లమ్మలు వారిది ప్రేమ వివాహం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన కృష్ణ కుటుంబం నాగమణి కుటుంబ నేపథ్యం వామపక్ష భావజాలం కలిగి ఉన్నది అందుకే ప్రజల పక్షపాతి సిపిఎం ఆధ్వర్యంలో పేదల పక్షాన పోరాడిన కుటుంబమని కొనియాడారు వారి మరణం సంతాప సభలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు లెనిన్ బాబు టీవీ ఎం వి ప్రసాద్ ఉప్పతల నరసింహారావు బొల్లం రాజు తోట పద్మ వై నాగలక్ష్మి టేకుల సత్యవతి పిట్టల నాగమణి సాంబశివరావు స్వరూప సంకినేని వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి పర్యటన





**ఖమ్మం/ కొత్తగూడెం, ఫిబ్రవరి 26 (మనం బ్యూరో) :**
ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పెనుబల్లి మండలంలోని బన్నె వెంకట శ్రీనివాసరావు కుమారుని అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని దీవించారు. సుజాతనగర్ మండలంలోని మంగపేటలో వైరా నియోజకవర్గ నాయకురాలు విజయబాయి నాయనమ్మ-తాతయ్యల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి సేవలను కొనియాడారు. సింగరేణి మండలంలోని మాణిక్యారం గ్రామంలో ధరావత్ బద్దులాల్ కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. కారేపల్లి క్రాస్ రోడ్ లోని శ్రీ సీతారామ ఎలక్ట్రానిక్స్ నూతన షాప్ ను ప్రారంభించారు. నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఖమ్మం రూరల్ లోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో గుండా మధుకర్ రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్నారు. మద్దివారిగూడెంలో కల్లెం ఉపేందర్ రెడ్డి ఇంట్లో నిర్వహించిన ఉప్పలమ్మ కార్యక్రమానికి, తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో కార్పొరేటర్ దొడ్డా నగేష్ ఇంట్లో నిర్వహించిన ఉప్పలమ్మ తల్లి వేడుకలో పాల్గొన్నారు. పలు ప్రయివేటు కార్యక్రమాలకు కూడా పొంగులేటి హాజరయ్యారు.

# బాలల కథల, కవితల పుస్తకాల ఆవిష్కరణ



**ఖమ్మం, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :**
నగరంలోని స్వర్ణభారతి కళ్యాణ మండపంలో ఆదివారం ఖమ్మం జిల్లాలో వివిధ పాఠశాలల విద్యార్థులు రాసిన కథలతో '' ఖమ్మం జిల్లా కథల పల్లకి'', కవితలతో'' సుగంధి'' పుస్తకాలుగా రూపుదిద్దుకున్నాయి. ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి ఇ. సోమశేఖరశర్మ, మువ్వా శ్రీనివాసరావులు హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో విద్యార్థులు సృజనాత్మక రంగాల్లో ముందుండాలన్నారు. సాహిత్యంలో వివిధ ప్రక్రియల్లో రచనలు చేయడం సంతోషకరమన్నారు. ఉపాధ్యాయులు ఆ దిశగా చేస్తున్న కృషి అభినందనలు అని పేర్కొన్నారు. బాలసాహిత్యం అభివృద్ధి చెందితే మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ బడిపిల్లలు కథలు, కవితలు చదవడం, రాయడం ద్వారా ఉత్తమ పౌరులుగా ఎదుగుతారన్నారు. భాషాభివృద్ధికి ముందుతరాలకు వారధులవుతారన్నారు. అనంతరం పుస్తకాలకు ఆర్థిక సహకారాన్ని అందించిన యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) మాట్లాడుతూ తనకు పిల్లలంటే ఇష్టమని, వారు రాసిన కథలు, కవితలు చదవడం మరీ ఇష్టమన్నారు. ఆ పుస్తకాల ముద్రణ అవకాశం తనకు రావడం మరీ మరీ ఇష్టమన్నారు. రానున్న రోజుల్లో కూడా తన వంతు సహకారమందిస్తానన్నారు. స్వర్ణభారతి కమ్మవారి కళ్యాణ మండపం అధ్యక్షులు బొగ్గవరపు రామచందర్‌రావు మాట్లాడుతూ పిల్లల కార్యక్రమం మా కళ్యాణ మండపంలో జరగడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పుస్తకాల సంపాదకులు, బాల సాహితీవేత్త సయ్యద్ షఫీ ఈ కార్యక్రమంలో భాగం పంచుకున్న, ఆర్థిక సహకారాన్ని అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులు బాల కవులు ఎస్.కె. రిజ్వాన, యలగాల పావని, మేడగాని శేషగిరి, యం. మనోరమ, వై. సుచరిత, యం. జ్యోతి, జి.డి. యస్.వి. రమణ, పురిమళ్ళ సునంద, కన్నెగంటి వెంకటయ్య, వై. దేవయ్య, కె. కృష్ణయ్య, పి. సీతారామారావు, ఎన్. వెంకటేశ్వర్లు, కె. బ్రహ్మం, జి. గోపాలకృష్ణ, సుగంధి పుస్తకం ప్రచురణకర్త బోళ్ల బ్రహ్మం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బాల సాహితీవేత్తలు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలి

**– మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**దమ్మపేట, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వగ్రామమైన గండుగులపల్లి గ్రామంలో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్ట్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి అధికారులను ఆదేశించడం జరిగింది అలాగే ప్రాజెక్టు పెండింగ్లో ఉన్న విషయాలను సెక్రటరీ రంజిత్ కుమార్ సేన్ తెలియజేశారు, వెంటనే స్పందించి పనులను త్వరగా పూర్తి చేస్తామని తుమ్మల కి హామీ ఇచ్చారు తదనంతరం ఇరు జిల్లాల కలెక్టర్ తో మాట్లాడి ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డితో మాట్లాడి పెండింగ్ పనులు జూన్ జూలై నెల వరకు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వాటర్ సొల్యూషన్ ఆథరైస్డ్ డీలర్ ఆఫీస్ ప్రారంభించిన కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు



**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :**
శ్రీ కింగ్‌కి వాటర్ సొల్యూషన్ ఆథరైస్డ్ డీలర్ ఆఫీస్‌ను స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ప్రథమ పూరీఫైడ్ తనే ఆక్వాగార్డ్ ను కొనుగోలు చేశారు. ద్వితీయ పూరిఫైడ్ జి+సీరీస్ ను మేళ్లచెర్వు వెంకటేశ్వర్లు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమం లో డిస్టిబ్యూటర్ ఉపేందర్, అథరైస్డ్ డీలర్ యలమందయ్య, సిపిఎం నాయకులు జబ్బార్, విక్రమ్, బీఆర్ఎస్ బాధ్యులు మల్సూర్, నాగేశ్వరావు, గంగరాజు పాల్గొన్నారు. మున్సిపల్ మేనేజర్ విజయానంద్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# విశ్రాంతి ఉద్యోగులకు స్థలం,ఇండ్లు మంజూరు చేయాలి

**– విశ్రాంతి ఉద్యోగుల చంద్రుగొండ యూనిట్ అధ్యక్షుడు కాల్లూరి సుధాకర్‌రావు డిమాండ్**



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :**
మండల కేంద్రంలో ఆదివారం జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ విశ్రాంతి ఉద్యోగుల డే సందర్భంగా యూనిట్ అధ్యక్షులు కాల్లూరి సుధాకర్ రావు అధ్యక్షతన విశ్రాంత ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగులు ఎన్నో ఏళ్ల నుంచి పలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. పెన్షనర్స్ కు హెల్త్ కార్డులు, ఉచిత బస్సు పాస్, పెన్షన్ సకాలంలో ఇచ్చే విధంగా ప్రభుత్వం పూనుకోవాలన్నారు.2023 సంవత్సరం గాను పిఆర్సి అమలు చేయాలని ఆయన కోరారు. పెన్షనర్ పై ఎటువంటి ఆధారం లేని పెన్షనర్స్ పై ఆధారపడేఆడపిల్లలకు పెన్షన్ సౌకర్యం కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం విశ్రాంత ఉద్యోగిని వెలగల సరస్వతితోపాటు పలువురి విశ్రాంతి ఉద్యోగులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పూనం నాగేశ్వరరావు, రామకృష్ణ,రామకృష్ణమాచారి అజరయ్య, వెంకటేశ్వరరావు,ఆంజనేయ శాస్త్రి, ఆనంద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- మూడోసారి కేసీఆర్ నే సీఎం
- ఖమ్మం ఎంపీ నామ
- ఖమ్మానికి ధీటుగా సత్తుపల్లి అభివృద్ధి
- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 26 (మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే... అందులో ఎటువంటి సందేహం లేదు...మూడోసారి కూడా కేసీఆర్ నే సీఎం కావడం ఖాయమని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం సత్తుపల్లి పట్టణంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో నామ, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో జరిగిన సభల్లో నామ మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరిగిన అభివృద్ధి,సంక్షేమమే బీఆర్ ఎస్ పార్టీకి పట్టం కడతాయని అన్నారు. దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధి తెలంగాణా లో జరిగిందని అన్నారు.తెలంగాణ రాకముందు రాష్ట్రం ఎలా ఉంది.. ఇప్పుడెలా ఉందో అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. పల్లెలు పట్టణాలలో పోటీపడుతూ అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని అన్నారు. 19 గ్రామాలకు జాతీయ అవార్డులు వచ్చాయన్నారు.ఇది కేసీఆర్ సృష్టించిన ఘన చరిత్ర అన్నారు. ఇప్పుడు దేశం యావత్తు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుందని తెలిపారురానున్న ఎన్నికలలో అభివృద్ధి కాముకులకే పట్టం కట్టాలన్నారు.రానున్న కాలంలో కేసీఆర్ కు అండగా నిలవాలన్నారు. ఎన్నికలప్పుడు వచ్చి మాయ, మోసపు మాటలు చెప్పే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, అటువంటి వారి ని నమ్మవొద్దన్నారు.పార్లమెంట్ లో తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడినప్పుడు నోరు మెదపని వారు ఇప్పుడు ఇక్కడకు వచ్చి అవాకులు చవాకులు పేలుతున్నారని అన్నారు. వారు పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో లేని



అభివృద్ధి ఒక్క తెలంగాణా లోనే ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ మంచి మెజార్టీ తో గెలుస్తుందని, మరింత అభివృద్ధి చేసుకుందామని నామ తెలిపారు.ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్ విజన్ తో సత్తుపల్లి పట్టణాన్ని అన్ని రకాలుగా ఖమ్మం జిల్లా కేంద్రంతో దీటుగా అభివృద్ధి చేసుకుంటున్నామని చెప్పారు. ఒక్క ఏడాదిలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు చేసుకోవడం మన అదృష్టమన్నారు.అందరి దీవెనలతో ,సమిష్టి కృషితో సత్తుపల్లి ని మరింత అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. గతంలో ఇంత అభివృద్ధి లేదన్నారు. రాబోయే కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరుగుతుందన్నారు. కేసీఆర్ , కేటీఆర్ సమర్ధ నాయకత్వం వల్లనే ఇదంతా సాధ్యమవుతుందన్నారు.

# అవినీతి నిర్మూలనే బీజేపీ ధ్యేయం

**– బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ**



**ఏన్కూరు, ఫిబ్రవరి 26 (మనం న్యూస్):** దేశంలో అవినీతి నిర్మూలనే బీజేపీ ధ్యేయమని జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని టీఎల్ పేటలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, శక్తి కేంద్రం ఇంచార్జి కొవ్వూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో దేశం అవినీతిలో కూరుకుపోయిందని, ప్రతిఒక్కరూ అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణను బంగారు తెలంగాణా చేస్తామని గద్దెనెక్కిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడనన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేశాడని తెలిపారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, డబల్ బెడ్ రూములు, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి వీటిలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు రాజ్యమని చెప్పుకుంటూ రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి రైతులను నట్టేట ముంచిందని మండిపడ్డారు. తెలంగాణలో బీజేపీ అవినీతి రహిత ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా ప్రతిఒక్కరూ ఒక సైనికునిలా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యాం సుందర్ నాయక్, మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, సీనియర్ నాయకులు నరుకుళ్ల వెంకటేశ్వర్లు, కట్టా ఖాదర్ బాబు, మండల ప్రధాన కార్యదర్శులు గుగులోత్ శశికిరణ్, చింతనబోయిన రాందాస్, పోతనబోయిన నరేంద్ర, చెరుకూరి నర్సింహారావు, చిట్టిబోతుల శ్రీనివాసరావు, కొండబాల శ్రీనివాసరావు, సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో గ్రామీణ వైద్యులు ముందంజ

**– పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి**

**ఖమ్మం, ఫిబ్రవరి 26 (మనం బ్యూరో) :** ఖమ్మం నగరంలో ఆదివారం బైపాస్ రోడ్ కృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 20వ మహాసభకు ముఖ్యఅతిథిగా పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. శభాష్ గ్రామీణ వైద్యులు , సమాజ సేవలో గ్రామీణ వైద్యులు ముందంజ లో ఉన్నారని , సమాజంలో గ్రామీణ వైద్యుల సేవలు మరువలేనివని అన్నారు . రోగాన్ని బట్టి డాక్టర్ దగ్గరికి తీసుకొని పోయి మెరుగైన వైద్యాన్ని సమయానికి అందెల చూస్తున్నారు . గ్రామీణ వైద్యులు అంటే ప్రాణ దాతలని వారి వల్ల కొన్ని వేల కుటుంబాలు అనాధలు కాకుండా నిలబడుతున్నాయని కొనియాడారు . సంఘం కార్యాలయానికి తమ వంతుగా నగదు రూపంలో గానీ స్థలం రూపంలో గానీ కొంత సహాయం చేస్తానని హామీ ఇచ్చారు . అలాగే తమ సమస్యలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చోర్వాత ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు . వైద్యం అంతే వ్యాపారం కాదని సేవా భావంతో కలిగి ఉండాలని సూచించారు . ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని , వారు ఎవరికి వ్యతిరేకం కాదని , ఆగిపోయిన శిక్షణా తరగతులను మళ్లీ పునర్దించి జీవో ప్రకారం అర్హులైన వారికి సర్టిఫికెట్ లను అందజేసి నకిలీ అని అవమానించే వారి నుండి రక్షించాలని కోరారు . అనంతరం వచ్చిన అతిథులను మరియు వివిధ మండలాల అధ్యక్షులను , కార్యదర్శులను ఘనంగా శాలువలతో సత్కరించారు . ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు , ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరావు వహించి మాట్లాడారు . వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో గ్రామీణ వైద్యులందరికీ శిక్షణ ఇప్పించి గుర్తింపు ఇవ్వాలని ప్రతిపాదన తీసుకొచ్చారని , ఆయన చనిపోవడంతో ఆగిపోయిం దని , ఆ తర్వాతకి తెలంగాణ ఉద్యమం మొదలైందని ఈ తెలంగాణ ఉద్యమంలో గ్రామీణ వైద్యుల్లంత చాలా చురుకుగా క్రియాశీలకంగా పనిచేశారని , రాష్ట్ర రోకలో , సకల జన సమ్మెలో పాల్గొన్నారని అన్నారు . ఆనాడు కేసీఆర్ ఏదైతే ఆగిపోయిందో గ్రామీణ వైద్యులకు మళ్లీ శిక్షణను ఇప్పించి సర్టిఫికెట్లు జారీ చేపిస్తానని అలాగే వైద్య వృత్తిలో కొన్నిటిని క్రియాశీలకం చేస్తానని ఆనాడు మాటిచ్చారని అది ఇంతవరకు చేయడం లేదని , క్రియా రూపంలో దాచలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత , జెడ్పిటిసి వరప్రసాద్ , రూరల్ ఎంపీపీ బెల్లం ఉమా – వేణు , గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ , రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ , ఖమ్మం జిల్లా కమిటీ , జిల్లా కార్యదర్శి అనంతరపు వెంకటాచారి మరియు సంకల్ప హాస్పిటల్ డాక్టర్ రాకేష్ , డాక్టర్ చైతన్య , క్యాన్సర్ నిపుణులు డాక్టర్ వంశీ , పిల్లల డాక్టర్స్ డాక్టర్ గౌతం , డాక్టర్ రాజ్ కుమార్ , ఎండుక్రైనాలోజిస్ట్ డాక్టర్ కావ్య , డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రదీప్ , జిల్లా ఉపాధ్యక్షులు యన్. మణికుమార్ , యం. సుదర్శన్ , పి. వెంకటరామయ్య లు పాల్గొన్నారు . ఉమ్మడి జిల్లాల నలుమూలల నుండి విచ్చేసిన గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు .



# 'అధికారుల ఆటవిడుపు'

**– ఫుట్ బాల్ కోర్టులో ఆడిన జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ డాక్టర్ వినీత్ జి, సింగరేణి డైరెక్టర్ ఫైనాన్స్ బలరాం**



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 26 (మనం ప్రతినిధి) :** ఫుట్ బాల్ కోర్ట్ ను వినియోగించుకుని మంచి క్రీడాకారులుగా తయారు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఆదివారం రాజీవ్ పార్కులో రూ 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఫుట్ సాల్ కోర్టులో ఎస్పీ డాక్టర్ వినీత్ .జి, సింగరేణి డైరెక్టర్ పా బలరాంతో కలిసి ఫుట్ బాల్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడాకారులను తయారు చేసేందుకు ఫుట్ బాల్ కోర్ట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్రీడాకారులకు ఈ ఫుట్ బాల్ కోర్టు ఒక మంచి ఆస్తి అవుతుందని చెప్పారు. కోర్టు నిర్వహణ బావుండాలని కొత్తగూడెం మున్సిపల్ అధికారులను అదేశించారు.

# ఆదర్శ గ్రంధాలయం మేడిదపల్లి

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :**

తిరుమలయపాలెం మండల పరిధిలోని మేడిదపల్లి గ్రామ గ్రామం లో గ్రంధాలయాన్ని గౌరవ సర్పంచ్ బండ్ల విజయ సురేష్ ఆధ్వర్యంలో 2021ఫిబ్రవరి 14న ఏర్పాటు చేయడం జరిగింది ఈ గ్రంధాలయం ఏర్పాటు చేయడం లో కీలక పాత్ర పోషించిన వారు గౌరవ ఎంపీటీసీ యర్ర పుష్పలత గౌరవ ఉపసర్పంచ్ మోర ఉపేందర్ రెడ్డి మరీ ముఖ్యంగ సైబర్ యూత్ మేడిదపల్లి వారి పాత్ర ఘననీయం అని చెప్పవచ్చు.వీరు గ్రంధాలయానికి పెయింటింగ్, బుక్స్, ఫర్నిచర్, ఫాన్స్, లైట్స్ గ్రంధాలయానికి డొనేట్ చేయడం జరిగింది అదేవిధంగా పిల్లలు ఆదుకోవడానికి చిల్డ్రన్ పార్క్ కి సంబందించిన మెటీరియల్స్ ని గ్రామపంచాయతీ వారికీ డొనేట్ చేయడం జరిగింది. సైబర్ యూత్ వారు వివిధ రాష్ట్రాలలో మరియు వివిధ దేశాలలో ఉద్యోగం చేస్తూనే వారి స్వంత గ్రామానికి ఉచితంగా సేవ చేయడం అనేది వారి మంచి మనసుకు నిదర్శనం మరియు మా గ్రామపంచాయతి చేసుకున్న అదృష్టం అని గౌరవ సర్పంచ్ శ్రీమతి బండ్లవిజయసురేష్ కొనియాడారు.ఇలాంటి మంచి మనసున్న దాతలు ప్రతీ గ్రామపంచాయతీ లో



ఉండాలని అలాగే ప్రస్తుతం పలు రకాల ప్రభుత్వఉద్యోగ నోటిఫికేషన్ లు పడుతున్న సందర్భంగా ప్రతీ గ్రామంలో ఉద్యోగాలకి ప్రిపేర్ అవుతున్న యువతి యువకులను దృష్టిలో ఉంచుకొని దాతల సహకారముతో ప్రతీ గ్రామపంచాయతీ లో గ్రంధాలయాలను ఏర్పాటు చేయాలనీ కోరుకుంటున్నానని ఈ సందర్భంగా గౌరవ సర్పంచ్ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో గౌరవ సర్పంచ్ గారితో పాటు గౌరవ ఎంపీటీసీ, ఉపసర్పంచ్, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి సాలె ఉపేందర్ గ్రామపెద్దలు మరియు యువతి యువకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి, ఆనందానికి సిమ్మింగ్ దోహదపడుతుంది

**– డాల్ఫిన్ లో స్విమ్మింగ్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎంపీ,ఎమ్మెల్యే**



**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 26 (మనం న్యూస్):** ఆరోగ్యానికి , ఆనందానికి ఈత ఎంతగానో దోహద పడుతుందని. ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు ,సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం సత్తుపల్లి డాల్ఫిన్ స్విమ్మింగ్ పూల్ లో జరిగిన కార్యక్రమంలో స్విమ్మింగ్ లో ప్రావీణ్యం సాధించిన ఐదో తరగతి విద్యార్థులు సాత్విక్, జ్ఞాన దీపులకు బహుమతులు అందజేశారు. సిమ్మింగ్ పూల్ నిర్వాహకులు పసుపులేటి నాగేశ్వరరావు ,అవినాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం వారు మాట్లాడుతూ... ఆరోగ్యాన్ని పెంపొందించుకొనుటకు ఈత ఎంతగా దోహదపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏసిపి రామానుజం , సీఐ కరుణాకర్, మున్సిపల్ చైర్ పర్సన్ కోసం పూడి మహేష్ మహేష్ , కమిషనర్ , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమ, వార్డ్ సభ్యులు గ్రాండ్ మౌలాలి, అమరవరపు విజయనిర్మల , గార్లపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండా బీజేపీ జెండా..



**తొర్రూరు, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :** ప్రజా గోస–బీజేపి భరోసా యాత్ర లో బాగంగా ఈ రోజు తొర్రూర్ లో స్థానిక భీరప్ప నగర్ లో శక్తి కేంద్రం ఇంఛార్జి శివసాయి ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అత్యంత శక్తి వంతమైన ధేశంగా ఎదుగుతూ ఉందని,భారత్ ను విశ్వ గురువు స్థానంలో నిలిపేందుకు ప్రధాని నరేంద్ర మోడీ గారు అహర్నిశలు కృషి చేస్తున్నారు అని తెలిపారు.పేదల కష్టాలను స్వయంగా అనుభవించిన వ్యక్తిగా తనలాంటి పరిస్థితి ఎవ్వరికి రాకూడదని పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు అని తెలిపారు.పేదలకు అండా బీజేపీ జెండా అని తెలిపారు.ప్రతీ పేదవారికి కార్పొరేట్ వైద్యం అందించేలా ఆయుష్మాన్ భారత్ పథకం రూపొందించి ప్రజారోగ్యం పట్ల నిబద్ధత తో పని చేస్తున్నారు అని, తెలిపారు.మోడీ నాయకత్వంలో భారత్ అత్యంత సురక్షితంగా మరియు సుభిక్షంగా ఉందని ఆయన నాయకత్వం ఈధేశానికి శ్రీరామ రక్ష అని కొనియాడారు.కరోనా విపత్తు వేళ ప్రపంచ దేశాలన్నీ ఆర్థికంగా మరియు అన్ని రంగాల్లో పూర్తిగా దెబ్బతిన్న దుర్భర పరిస్థితి లో ప్రపంచ వ్యాప్తంగా కరోనా నివారణ వ్యాక్సిన్ అందించి అందరికీ భారత్ అండగా ఉంటుందని భరోసా కల్పించిన ఘనత మోడీ కి దక్కింది అని తెలిపారు.నిరంకుశ,నియంతృత్వ, అవినీతి పాలన లో కష్టాలు పడుతున్న తెలంగాణ ప్రజలకు భరోసా కల్పించడానికే బీజేపీ భరోసా యాత్ర, స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేస్తున్నారు అని, తమ కష్టాలను తెలియజేస్తూ బీజేపీ కి ఉంటాం అని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు.రాష్ట్రంలో ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో కేసిఆర్ సర్కారు కు తగిన గుణపాఠం చెప్పి బీజేపీ ని బలపరుస్తారని రాష్ట్రంలో బీజేపీ కమలం జెండా ఎగురడం ఖాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, బూత్ అధ్యక్షులు ఉల్లెంగుల రాజేష్, నాయకులు వడ్లకొండ రవి, ఎనగందుల శ్రవన్ పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ

**కురవి, ఫిబ్రవరి 26 (మనం న్యూస్):** కురవి మండలం గుండ్రాతిమడుగు గ్రామంలో కురవి మండలానికి చెందిన 14 మంది సి ఎం ఆర్ ఎఫ్ లబ్ధి దారులు గత కొంతకాలంగా అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చికిత్సచేయించుకుంటూ పేదరికం కారణంగా వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్నందున వారి హాస్పిటల్ వైద్య ఖర్చుల సహాయార్థం మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి రూ.4,50,500 లు ( అక్షరాల నాలుగు లక్షల 50 వేల ఐదువందల రూపాయలు ) మంజూరు చేయించిన చెక్కులను లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులకు అందజేసిన .బండి వెంకటరెడ్డి జెడ్పిటిసి కురవి,నూకల వేణుగోపాల్ రెడ్డి మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు నరహరి గౌడ్ గుండబోయిన సూరయ్య, దిరవత్ వీరన్న సర్పంచులు పద్మా నెహ్రూ నాయక్, బోడ శ్రీను ,జంగిలి హరిప్రసాద్, బుజ్జీ బద్రు నాయక్ ,జీవన్ నాయక్ , మొగిలిచర్ల ఉపసర్పంచ్ నరేష్ , భారా స నాయకులు రామ్మూర్తి,మల్లయ్య ఉపేందర్, రాజు ,లక్ష్మణ్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఊరురా ప్రజాగోస–బిజెపి భరోసా యాత్ర



**పెద్దవంగర, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :** రాష్ట్రంలో ఊరూరా ప్రజాగోస బిజెపి భరోసా యాత్ర పేరుతో బిజెపి నాయకత్వం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లను నిర్వహిస్తుంది, అందులో భాగంగా మండలంలోని ఎల్బీ తండాలో ఆదివారం రోజున శక్తికేంద్రం ఇన్చార్జి జాటోత్ శంకర్ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ పెదగాని సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, సామాన్య ప్రజలపై పెను భారం మోపుతూ, అరచేతిలో వైకుంఠం చూపిస్తూ, ప్రజలను మభ్యపెడుతూ నడిపిస్తున్న ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించాలంటూ పిలుపునిచ్చారు, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వంపై ప్రజా సమస్యలను తీర్చడం పై ఉన్న బాధ్యతను ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నారు, ప్రజలారా సమయం ఆసన్నమైంది ఒక్కసారి ఆలోచించండి డబుల్ ఇంజన్ సర్కారు వస్తేనే దేశం రాష్ట్రం బాగుపడుతుంది నరేంద్ర మోడీ నాయకత్వం ప్రపంచమంతా గర్విస్తుంటే కేసీఆర్ మాత్రం పిచ్చి ప్రేలాపనలతో కలలు కంటున్నాడని ముఖ్యమంత్రిపై విరుచుకుపడ్డారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడే దశలో బిజెపి పార్టీ ఎంతగానో సహకరించిందని, ఒక్కసారి బిజెపి పార్టీకి రాష్ట్రంలో అధికారం ఇవ్వాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు, బిజెపి ప్రభుత్వం ఏర్పడితే విద్య, వైద్యం ఫ్రీగా అందిస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి, లేగ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్, పెద్దవంగర మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్, నాయకులు సాయిని ఝాన్సీ రవి, తలారి సోమయ్య, అనిల్, కోట కుమార్, సుఖియా నాయక్ పాల్గొన్నారు.



## భగవాన్ శ్రీ సత్య సాయి బాబా పల్లకి సేవ

**డోర్నకల్ మండలం ఫిబ్రవరి 26 (మనం న్యూస్ ) :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో...భగవాన్ బాబా వారి శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం పల్లకీ సేవ నిర్వహించారు. ఖమ్మం సమితిలోని యువజన విభాగం వారి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6.00 గంటలకు లకావత్ తండా (గ్రామంలో) 31వ పల్లకీసేవ, అంగ రంగ వైభవంగా నిర్వహించారు. లకావత్ ఉపేందర్ అంజలి ఇంటివద్ద నుండి ప్రారంభమై, ఆ గ్రామ వీధులలో విహారింప చేసి తిరిగి వచ్చాక స్వామి వారికి హారతి సమర్పించి పల్లకీ సేవ ముగించారు.

# గిరిజన సంఘం రాష్ట మహాసభల గోడపత్రిక విడుదల

**కురవి, ఫిబ్రవరి 26 (మనం న్యూస్) :** కురవి మండల కేంద్రంలో, అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ గిరిజన సంఘం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో మార్చి 1, 2, 3 తేదీలలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల గోడ పత్రికను జిల్లా నాయకులు కిషన్ నాయక విడుదల చేశారు.ఈ సందర్భంగా సంఘం కిషన్ నాయక్, మాట్లాడుతూ.... తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో మార్చి ఒకటో తేదీన భారీ బహిరంగ సభ ర్యాలీ ప్రదర్శన ఉంటుందని ఈ ప్రాంతం నుంచి కూడా గిరిజనులు పెద్ద ఎత్తున తల్లి రావాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తెగల సంస్కృతితో ఆటపాట కళా ప్రదర్శనతో పాటు రెండు వేల మంది గిరిజన యువతి యువకులతో గ్రీన్ టీ షర్టు కవాతు నిర్వహిస్తున్నామని వారు అన్నారు ప్రతి తాండ గిరిజన గూడయాలనుండి ఎరుకల పెంటల నుండి కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి మహాసభలను జయప్రదం చేయాలని



వారు కోరారు ఈ మహాసభలలో గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు చేసిన పోరాటాలు కార్యక్రమాలు సాధించిన విజయాలను సమీక్ష చేసుకొని రాబోయే మూడేళ్ల పాటు చేయాల్సిన కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా బృందాకర మాజీ పార్లమెంట్ సభ్యురాలు ఆదివారం రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు, డాక్టర్ మీడియా బాబురావు ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బానోద్ దేవా నాయక్, బాదావత్ లింగా నాయక్ , తేజావత్ లక్ష్మణ్ నాయక్, భూక్యా నాగులు , తదితరులు పాల్గొన్నారు.